

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 21 మార్చి, 2025 | 8 పేజీలు

స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాలను పరిశీలించిన స్టేట్ అబ్జర్వర్

విశాలాంధ్ర-రాయచోటి:పదవ తరగతి పరీక్షలు ముగిసిన అనంతరం చేపట్టనున్న స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాలను గురువారం స్టేట్ అబ్జర్వర్ మధుసూదన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చేపట్టనున్న స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజులతో కలిసి పరిశీలించారు. ముఖ్యంగా స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాలలో గాలి వెలుతురుతో పాటు భద్రత ఏర్పాట్లను తనిఖీ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం పరీక్ష కేంద్రాలలో విద్యార్థుల సౌకర్యార్థం చేపట్టిన ఏర్పాట్లపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది, డిఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అత్యాధునిక ఈ-క్లాస్ రూమ్ ప్రారంభం

విశాలాంధ్ర-కడప క్రైం : జిల్లా పోలీస్ శాఖలోని సిబ్బంది జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం (డి.టి.సి) లో నిర్వహించే శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని, దైనందిన విధి నిర్వహణలో మరింత ప్రభావవంతంగా నిర్వర్తించాలని జిల్లా_ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. గురువారం నగర శివార్లలోని డి.టి.సి లో అత్యాధునిక ఈ-క్లాస్ రూమ్ ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. పూర్తిగా ఎయిర్ కండిషన్డ్ చేసిన ఈ-క్లాస్ రూమ్ లో శిక్షణార్థులకు ఉపయోగపడేలా అధునాతన ప్రొజెక్టర్, ఇతర పరికరాలు, వసతులతో తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాటాడుతూ ఉద్యోగ జీవితంలో ఎప్పటికప్పుడు అప్ డేట్ గా ఉంటూ వివిధ అంశాలపై పట్టు సాధించాలని సూచించారు. ఈ-క్లాస్ రూమ్ ను రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీం ను జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి

మృతుని బంధువులు హాస్పిటల్ ముందు ధర్నా

విశాలాంధ్ర-మదనపల్లి: కురబల కోట మండలంలోని ముదివేడు సమీపంలో గురువారం సాయంత్రం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముదివేడుకు చెందిన చికెన్ సెంటర్ నిర్వాహకుడు హుస్సేన్ సాబ్ కొడుకు మౌలాలి(26) తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. బాధితున్ని స్థానికులు వెంటనే మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమించడంతో, రుయాకు వెళ్లాలని డాక్టర్లు రెఫర్ చేశారు. అంతలోనే మదనపల్లి ఏరియా హాస్పిటల్ మౌలాలి మృతి చెందాడు. ముదివేడు క్రాస్ నుంచి మదనపల్లి తరలిస్తున్న 108 వాహనంలో ఎలాంటి పరికరాలు లేనందున మరియు మౌలాలిని మదనపల్లి హాస్పిటల్లో చేర్చిన తర్వాత అక్కడున్న డ్యూటీ డాక్టర్లు స్పందించకపోవడంతో ఈ దుర్ఘటన జరిగిపోయిందని ఎంత బతిమాలిన డాక్టర్లు కనికరించక పోవడమే నిండు ప్రాణం పోయిందని. మృతుడి కుటుంబం రోదనలతో హాస్పిటల్ రూదనుల ఘోషగా ఏర్పడింది. మృతునికి భార్య సాధ్య ఒక కుమార్తె ఉంది. కాగా మౌలాలిని ఢీకొట్టిన సిద్దారెడ్డి గారి పల్లి కు చెందిన శ్రీనివాసులు 40 స్కూటర్ రిస్టు పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఘటనపై ముదివేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిరుద్యోగ సమస్య నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లాలో నిరుద్యోగ సమస్య నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ఈనెల 21వ తేదీ శుక్రవారం శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల, మాసాపేట నందు మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళాకు 30 ప్రముఖ కంపెనీలు అభ్యర్థుల చెంతకు రావడం జరుగుతుందని జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలన్నారు. జాబ్ మేళాలో 2000 ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటలకు అభ్యర్థులు శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల కు చేరుకొని తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.జిల్లా నలుమూలల నుంచి ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరు కావడం జరుగుతుందని అభ్యర్థుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజన వసతి కల్పించడం జరుగుతుంది.

రేషన్ డీలర్లు దోచేస్తున్నారు..!

కొన్ని దుకాణాలు రెండు రోజులకే పరిమితం -వాహనాలు తిరగకున్నా వేతనాలు -తూకాల్లో మోసం -పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పేద ప్రజలు ఆకలిచావులకు గురికాకూడదన్న సదుద్దేశ్యంతో ప్రభుత్వం చౌకదుకాణాల ద్వారా నిత్యావసర వస్తువులను పంపిణీ చేయడం ప్రారంభించిన సంగతి అందరికీ తెలిసిందే. ఓ దశలో తక్కువ ధరలకే పలు రకాల సరుకులను అందించిన ఘటనలు కూడా ఉన్నాయి. అయితే కాల క్రమంలో రాను రాను కేవలం బియ్యం పంపిణీకే పరిమితం అయ్యారన్న అపవాదు నెలకొంది. ఇలాంటి పరిస్థితుల మధ్య ఎర్రగుంట్ల మండలంలో ముఖ్యంగా పురపాలికలో డీలర్ల ఇష్టారాజ్య వ్యవహార శైలితో కార్డుదారులు దోపిడీకి గురవుతున్న వైనం తీవ్ర చర్చకు దారితీస్తోంది. కొందరు డీలర్లు రెండు, మూడు రోజులకే తమ దుకాణాలకు తాళాలు వేసి బియ్యం అయిపోయాయంటూ చెబుతుండడం పట్ల పేదప్రజలు కూటమి ప్రభుత్వంపై నిట్టూర్పుతూ వెళుతున్న వైనాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. చాలా మంది డీలర్లు తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. 15 కిలోలకు ఒకటిన్నర కిలో చొప్పున మిగుల్చుకుంటున్నట్లు కార్డుదారులు వాపోతున్నారు. డీలర్లు అంతా అధికార పార్టీకి చెందినవారే కావడంతో సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు సైతం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారన్న విమర్శలు బలంగా ఉన్నాయి. మండలంలో మొత్తం 37 చౌకదుకాణాలు ఉండగా ఇందులో పట్టణ పరిధిలో 13 గ్రామీణ ప్రాంతాల్లో 24 ఉన్నాయి. వీటి పరిధిలో 41,299 మంది కార్డుదారులు ఉన్నారు. 12 ఎండీయు వాహనాలు ఉన్నాయి. ఎర్రగుంట్ల స్టాక్ పాయింట్ నుండి ప్రతినెలా ఎర్రగుంట్ల, వీరపునాయునిపల్లె మండలాలతో పాటు కమలాపురం మండలంలోని 5 షాపులకు సుమారు 350 టన్నుల నుండి 400 టన్నుల వరకు బియ్యం సరఫరా అవుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. పలువురు డీలర్ల ఒత్తిడితో కొన్ని ఎండీయు వాహనాలు నిలిపివేసినట్లు తెలుస్తోంది. వీటి ఆపరేటర్లకు సంబంధించిన వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తూనే ఉంది. ఈ మొత్తం ఎవరి జేబుల్లోకి వెళుతోందో బోధపడడం లేదు. సరుకుల అస్తవ్యస్త పంపిణీ వ్యవహారంపై ఎవరైనా డీలర్లను ప్రశ్నిస్తే మీ ఇష్టం వచ్చిన వారికి చెప్పుకోండి అంటూ కొందరు డీలర్లు సమాధానం ఇస్తున్నట్లు పలువురు వాపోతున్నారు. కాగా ఎర్రగుంట్ల ప్రాంత అస్తవ్యస్త ప్రజా పంపిణీ వ్యవస్థపై పలువురు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అలాగే స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి దృష్టికి కూడా డీలర్ల వ్యవహారాన్ని తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. కాగా ఈ వ్యవహారంపై స్థానిక మండల రెవెన్యూ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మిని వివరణ కోరగా అలాంటిదేమీ లేదని పంపిణీ సక్రమంగా ఉందని స్పష్టం చేశారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర -పులివెందుల: పులివెందుల పట్టణములో అక్కడక్కడ నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ రాముడు కు కాంగ్రెస్ పార్టీ నాయకులు వేలూరు శ్రీనివాస్ రెడ్డి, కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి లు విజ్ఞప్తి చేశారు ఆమేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం కమిషనర్ ను కలుసుకుని నీటి సమస్యను వివరించారు. వేసవి కావడంతో పట్టణ పరిధిలోని కొన్ని ప్రాంతాలలో మంచినీటి సమస్య విలయతాండవం చేస్తుందని కమిషనర్ కు వారు వివరించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ పట్టణ పరిధిలో కొన్ని ప్రాంతాలలో జాగారం చేస్తే కానీ బిందెడు నీళ్లు దొరకడం కష్టంగా ఉందన్నారు. ముఖ్యంగా పేదలు నివాసముంటున్న ప్రాంతాలలో తాగునీటి సమస్య గురించి పట్టించుకోలేదన్న విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. 2004 లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పులివెందుల పట్టణ ప్రజలకు 24 గంటలు తాగునీరు అందించాలని సంకల్పించారన్నారు. ఈ క్రమంలోఅప్పట్లో సింహాద్రిపురం మండలం నక్కలపల్లి వద్ద సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును ఏర్పాటుచేసి అక్కడి నుంచి స్థానిక ధ్యాన్ చంద్ క్రీడామైదానంలో క్లోరినేషన్ ట్యాంకు ఏర్పాటు చేయించారన్నారు. క్లోరినేషన్ ట్యాంక్ నుంచి పట్టణ పరిధిలో మూడు ప్రాంతాలలో ఉపరితల జలాశయాలను ఏర్పాటు చేశారన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలు ఫలించడంతో పట్టణ ప్రజలు కూడా అప్పట్లో హర్షం వ్యక్తం చేశారన్నారు. ఇటీవల కాలంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద వివిధ సాంకేతిక కారణాలు లోపించడంతో తాగునీటికి అంతరాయం ఏర్పడినట్లు అధికారులు వెల్లడించారన్నారు. కానీ ప్రస్తుత సమయంలో పలు ప్రాంతాలలో తాగునీటి సమస్య ఉందని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని తాము కమిషనర్ ను కోరామన్నారు. కమిషనర్ కూడా సానుకూలంగా స్పందించినట్లు వారు వెల్లడించారు.

కోట్లు మింగేసిన తిమింగలాలపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-వేంపల్లి: జిల్లాలోనే మేజర్ పంచాయతీ అయినా వేంపల్లి గ్రామపంచాయతీలో కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని మింగిన తిమింగలాలపై చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ కోరారు ఈ మేరకు 2019 నుండి 2022 వరకు పంచాయతీలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని కోరుతూ ఈనెల10న జిల్లా పంచాయతీ అధికారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 నుంచి 2022 మధ్యకాలంలో ఇక్కడ పనిచేసినటువంటి ఈవో భూమి రెడ్డి మల్లికార్జున రెడ్డి , జూనియర్ అసిస్టెంట్ జంగిటి హరి కృష్ణ లు కలిసి తమకు ఇష్టం వచ్చినటువంటి సిబ్బందిని నియమించుకొని దొంగ పుస్తకాలు ముద్రించి ప్రజల వద్ద ఇష్టానుసారంగా పన్నులు వసూలు చేసి దిగమింగారని చెప్పారు. ఇంటి పేరు మార్పు కొరకు ఒక ధర ప్లాన్ అప్రూవల్కుకు ఒక ధర మంచినీటి కొళాయి కనెక్షన్ కు ఒక ధరలు కేటాయించి తమకు ఇష్టం వచ్చిన విధంగా ప్రజల వద్ద నుండి డబ్బులు వసూలు చేసి ప్రభుత్వ ఖాతాలో జమచేయకుండా తమ జేబులు నింపుకున్నారని అన్నారు.అవినీతి అంతం %బీణూ% పంతం కాబట్టి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి గారి ఫిర్యాదు మేరకు వేంపల్లి పంచాయతీలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపి ఈవో తో పాటు పోరుగు సేవల సిబ్బందిని సస్పెండ్ చేయడం జరిగిందని అన్నారు. ఇదే తరహాలోనే గత మూడేళ్లలో జరిగిన అవినీతి పై రసీదు పుస్తకాలలోని ఎమ్మార్ నెంబర్ల వారీగా చూసి నిగ్గు తేల్చిన అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అవసరమైతే కొన్ని రశీదులు తీసుకుని డబ్బులు కట్టారా పంచాయతీ కి అని ప్రజలను విచారణ చేయాలని చెప్పారు. ఇరవై నెలలుగా ఎలాంటి విధులు నిర్వహించని జూనియర్ అసిస్టెంట్ ఈఓ సస్పెండ్ అయిన వెంటనే కార్యాలయంలో ఉన్న రికార్డులను తన అధీనంలోకి తీసుకోవడం లో ఉన్న శ్రద్ధ ఉద్యోగ నిర్వహణ పై ఎందుకు లేదని అన్నారు. అదేవిధంగా వీరి విషయంలో కూడా క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవాలను వెలికి తీసి భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి చర్యలకు పాల్పడకుండా బయపడేవిధంగా శాఖపరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విచారణ అధికారులను కోరినట్లు చెప్పారు. రికార్డులు జమ్మలమడుగు లో ఉన్నందువల్ల అవి ఇక్కడికి వచ్చిన వెంటనే క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవాలను బయటకు తీసి డిపిఓ గారికి నివేదిక సమర్పిస్తామని విచారణ అధికారులు చెప్పినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు సింగారెడ్డి రామ మునిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ తొలగించారు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కూటమి ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ తొలగించారని. మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్బి అంజద్భాష అన్నారు. గురువారం ఆయన నివాస కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవిత్ర హజ్ యాత్రకు వెళ్ళే వారికి విజయవాడ నుండి ఎంబార్కేషన్ పాయింట్ తొలగించారని ఇది కూటమి ప్రభుత్వ వైఫల్యమని అన్నారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఎంతో ప్రయాసలతో, కష్టపడి ఇక్కడ పాయింట్ సాధించామన్నారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ తొలగించారన్నారు. గతంలో మన రాష్ట్రం నుండి హజ్ యాత్రకు వెళ్లాలంటే వేరే ప్రాంతాల నుండి వెళ్ళేవారనీ గుర్తు చేశారు. 2019 లో కూడా హైదరాబాద్ ఎంబార్కేషన్ పాయింట్ నుండి హాజీలు యాత్రకు వెళ్లారన్నారు. అప్పట్లో తెలంగాణ ప్రభుత్వం మన రాష్ట్ర హాజీలకు సరైన సదుపాయాలు కల్పించలేదనీ ఆ తర్వాత మన రాష్ట్రం నుండే హాజీలను హజ్ యాత్రకు పంపించాలని అప్పటి సిఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు. 2020లో మన రాష్ట్రం విజయవాడ నుండి ఎంబార్కేషన్ పాయింట్ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందనీ తెలిపారు. 2020, 2021 రెండేళ్ల కరోనా నేపథ్యంలో హజ్ యాత్ర జరగలేదన్నారు. 2022 లో కూడా తక్కువ మందిని మాత్రమే అక్కడి ప్రభుత్వం అనుమతించిందనీ తెలిపారు. 2023 లో కేంద్ర ప్రభుత్వానికి అప్పటి వైసీపీ ప్రభుత్వం లేఖ రాయడం జరిగిందన్నారు. 2023 లో మన రాష్ట్రం నుండి విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండి 1813 మంది హజ్ యాత్రకు వెళ్లారనీ గుర్తు చేశారు. అదనపు భారాన్ని అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం భరించేలా ఉత్తర్వులు జారీచేసిందనీ తెలిపారు. ఇంత కష్టపడి సాధించిన ఎంబార్కేషన్ పాయింట్ తీసేయడం బాధాకరమన్నారు. ఇది కేవలం కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం మాత్రమే. అని మైనార్టీ వర్గాలను ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్తిగా విస్మరించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ హజ్ కమిటీ చైర్మన్ గౌసులాజం,మాజీ చైర్మన్ కరిముల్లా, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ జావుల్లా,కార్పొరేటర్లు మహమ్మద్ షఫీ, అస్మతుల్లా, నార్త్ జోన్ అధ్యక్షులు బిహెచ్ ఇలియాస్, జిల్లా కార్యదర్శి చాంద్ బాషా, జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు వైస్ చైర్మన్ రిజ్వాన్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఇబ్రహీం, నాయకులు రాయల్ బాబు, చాంద్ అలీ,సలీం సాహెబ్, భాన్న తదితరులు ఉన్నారు.

చేనేత కార్మికులకు ఆధ్వర్యంలో సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర- పీలేరు:- పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు,ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఒక్కటొక్కటి నెరవేరుస్తూ కుల మతాలకు అతీతంగా ముందుకు సాగుతూ మరిన్ని సంక్షేమలకు ప్రజలకు అందిస్తూ, చేనేత కార్మికుల ఇంటి నిర్మాణానికి అదనంగా 50 వేల రూపాయలు సహకారం అందించేందుకు, అంతేకాకుండా చేనేత కార్మికులకు జీఎస్టీ రియంబర్స్మెంట్ అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని,తెలుగుదేశం పార్టీ జాతీయ చేనేత రాష్ట్ర అధికార ప్రతినిధి పోలీశెట్టి సురేంద్ర అన్నారు. తిరుపతి రోడ్డు మార్గంలోని హెరిటేజ్ ఎదురుగా చౌడేశ్వరి చేనేత నగర్ లో ఉన్న చౌడేశ్వరమ్మ ఆలయం ఎదురుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి చేనేత కార్మికులు, మహిళలు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా పోలిశెట్టి సురేంద్ర మాట్లాడుతూ చేనేత కళాకారులకు 200 యూనిట్లు పవర్ లూమ్స్ ఉన్నవారికి 500 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రతిపాదనకు చంద్రబాబు గారి అధ్యక్షతన సమావేశమై మంత్రి మండలిలో ఆమోదముద్ర వేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే ఇచ్చిన హామీలను మంత్రిమండలిలో కార్యరూపం దాల్చి పెట్టడం ఎన్డీఏ ప్రభుత్వానికి నిబద్ధతకు నిదర్శనమని ఆయన అన్నారు. అలాగే యువ గళం పాదయాత్రలో చేనేత కార్మికులకు చేయూత నివ్వాలని విద్యాశాఖ, అండ్ ఎలక్ట్రానిక్ మంత్రి యువనేత నారా లోకేష్ చేనేత కార్మికుల వస్త్రాలు నేసే వారి జీవితాలలో కష్టాలు చూశారని, ధర్మవరం, వెంకటగిరి చేనేతల కార్మికులు పడుతున్న ఇబ్బందులు చూశారని చేనేతలకు ఉచిత విద్యుత్ ఇస్తామని అప్పుడే హామీ ఇచ్చారని ఆయన అన్నారు.అలాగే చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ కల్పించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తుందని చేనేత కార్మికులకు భద్రత భరోసానిస్తున్న చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చేనేత కార్మికులు, రైతులు, పంచాయతీ కార్మికులపై సందర్భం వచ్చినప్పుడల్లా అసెంబ్లీలో వారి సమస్యలపై మాట్లాడడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిందని కార్మికులు పట్ల ఆయనకున్న అభిమానం, ఆయన వాయిస్ అందరిలోకి తీసుకొనిపోవడం, ఆయన గళాన్ని వినిపించడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మడక మదన్మోహన్, రిటర్న్ టీచర్ వెంకట్రామయ్య, జోకా నాగరాజా, దొండ్ల ఈశ్వరయ్య, జ్యోతి, తులసి కుమారి, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఏ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్సి272501

సెక్యూరిటైజేషన్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

వీహెచ్ఎఫ్సిఎల్ నుండి పొందిన పరపతి సౌకర్యాల యొక్క వడ్డీని చెల్లించడంలో మరియు అసలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. అందుచేత సదరు పరపతి సౌకర్యాలు నిరర్థక ఆస్తులుగా మారాయని వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ముంబైలోని దాని ప్రధాన కార్యాలయం ద్వారా ఈ క్రింది రుణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద వారికి ఈ నోటీసులు జారీ చేయబడ్డాయి, అయితే అవి వారికి అందజేయబడక తిరిగి వచ్చినందున బహిరంగ నోటీసు మార్గంలో వారికి దీని గురించి తెలియజేయడమైనది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎక్కౌంట్ నం.	సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	తనఖాపెట్టబడిన ఆస్తి యొక్క వివరాలు
దార్ల ఈశ్వరయ్య (రుణగ్రహీత), దార్ల వెంకటరమణ, (సహ-రుణగ్రహీత), దార్ల లక్ష్మమ్మ (సహ-రుణగ్రహీత) LP0000000094161	11-ఫిబ్రవరి -25 తదుపరి వడ్డీ మరియు దానిపై చార్జీలతో 10-ఫిబ్రవరి-25 నాటికి రూ.962251/-	వై.ఎస్.ఆర్. కడప జిల్లా, పుల్లంపేట ఉప జిల్లా, పుల్లంపేట మండలం, దళవాయిపల్లె గ్రామపంచాయతీ, కేతరాజుపల్లె గ్రామ ఏరియా, కేతరాజుపల్లె గ్రామ పొలం సైట్ సం. 57, డోర్ నెం. 4/160 ఆర్సిసి ఇల్లు, ఆంధ్రప్రదేశ్, 516107. ఈ సరిహద్దుల్లో తూర్పు-పశ్చిమ రెండు వైపులా 46 చదరపు అడుగులు (14.01 మీటర్లు) ఉత్తరం-దక్షిణం రెండు వైపులా 38 చదరపు అడుగులు (11.57 మీటర్లు) మొత్తం కొలతలు 194.22 చదరపు గజాల స్థలం మరియు ఇది తూర్పు-పశ్చిమ రెండు వైపులా నిర్మించిన ఆర్సిసి స్లాబ్ ఇంటి కొలతలు 30.2 చదరపు అడుగులు (9.20 మీటర్లు) ఉత్తరం-దక్షిణం రెండు వైపులా 29.08 చదరపు అడుగులు (9.08 మీటర్లు) మొత్తం కొలతలు 899.96 చదరపు అడుగుల గ్రౌండ్ ఫ్లోర్ ఆర్సీసీ స్లాబ్ హౌస్ దానిలోని అన్ని సౌలభ్య హక్కులతో సహా. హద్దులు: ఉత్తరం - పంచాయతీ రోడ్డు, దక్షిణం - గాలితిట్టి మణి ఖాళీ స్థలం, తూర్పు - త్రుగురి రామారావు ఖాళీ స్థలం, పడమర- గాలితొట్టి మణి ఎసిసి షీట్ ఇల్లు.
గుజ్జుల వెంకటసుబ్బయ్య (రుణగ్రహీత), గుజ్జుల పార్వతి (సహ-రుణగ్రహీత) LP0000000161355	11-ఫిబ్రవరి -25 తదుపరి వడ్డీ మరియు దానిపై చార్జీలతో 10-ఫిబ్రవరి-25 నాటికి రూ.963242/-	ఆంధ్ర ప్రదేశ్, 516289, కడప జిల్లా, కడప రిజిస్ట్రేషన్ జిల్లా, కమలాపురం మండలం, చిన్నచేపల్లి రెవెన్యూ గ్రామ పరిధి, కొండాయపల్లె గ్రామ పంచాయతీ, ఈడిగపల్లె గ్రామం, డోర్ నెం 3/34 రెండు భాగాల ఆర్సిసి ఇంటి సర్వేనెం. 105-2 పైకీ 0.04 సెంట్లు 132 చదరపు లింకులు లేదా 200 చదరపు గజాలు. హద్దులు: ఉత్తరం- ఎన్ చపలాల ఇల్లు, దక్షిణం - రామిశెట్టి మురళి యొక్క స్థలం, తూర్పు - కాసెట్టి వెంకట సుబ్బయ్య ఇల్లు, పశ్చిమం- సిమెంట్ రోడ్డు

నోటీసు సర్వీసుకు ప్రత్యామ్నాయంగా ఈ చర్యలు తీసుకోబడును. ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తం బకాయిలు చెల్లించవలెనని పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (ఎక్కడైనా వర్తించే చోట)కు సూచించడమైనది. విఫలమైన పక్షంలో ఈ నోటీసు తేదీ నుంచి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి. దయచేసి పేర్కొన్న నోటీసు సెక్షన్ 13(13) ప్రకారం రుణగ్రహీతలకు/గ్యారంటీదారులకు/ తనఖా పెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని తెలియజేసిందని తెలియజేయండి. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం పైన పేర్కొన్న తనఖాపెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని రుణగ్రహీతలకు/ హామీదారులకు/తనఖాదారులకు తెలియజేసినట్లు కూడా దయచేసి పేర్కొన్న నోటీసును భావించవలెను.

తేదీ: 21.03.2025
ప్రదేశము: కడప

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన లిమిటెడ్

అర్హుల పింఛన్లు తొలగించొద్దు

విశాలాంధ్ర-పులివెందుల: అర్హులైన వారి పింఛన్లు తొలగించవద్దని వైసిపి దివ్యాంగుల విభాగం నియోజకవర్గ అధ్యక్షులు చాగలేటి భాస్కర్ కోరారు. ఆ మేరకు ఆయన వికలాంగుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పులివెందుల సర్వజన వైద్యశాల సూపరిండెంట్ శ్రీనివాస్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ 1983 నుండి వికలాంగుల పెన్షన్ పొందుతున్నా అవయవాలులేని అభాగ్యుల కడుపు కొట్టడం మంచిదికాన్నారు. రీవెరిఫికేషన్ పేరుతో దివ్యాంగులను వేధిస్తే వారిపక్షాన తమపోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. వికలాంగుల హక్కుల చట్టం – 2016 మార్గదర్శకాల పుస్తకాన్ని సూపరిండెంట్‌కు అందించామన్నారు. అర్హతగల వికలాంగుల పెన్షన్ తొలగిస్తే, దివ్యాంగుల ప్రయోజనాలకు భంగం కలిగిస్తే చట్టం సెక్షన్ 91, 92 ప్రకారం వైద్యులపై చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. బోగస్ వికలాంగులను తొలగిస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, ఆవిషయంలో డాక్టర్లకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. అర్హులకు అన్యాయం చేసినప్పుడే తాము ఉద్యమిస్తామన్నారు. రీవెరిఫికేషన్ చేస్తున్న కొంతమంది వైద్యులు దివ్యాంగులను భయాందోళనకు గురిచేస్తూ, వారి ఆత్మ గౌరవం దెబ్బతినేలా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రస్తుత రీవెరిఫికేషన్ లో భోగస్ సర్టిఫికెట్ అని తేలిన పక్షంలో, గతంలో ఆ ఫేక్ సర్టిఫికెట్ ఇచ్చిన వైద్యులకు వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం మూడు సంవత్సరాల జైలుశిక్ష, జరిమానా విధించాలని, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో వారి రిజిస్ట్రేషన్ రద్దుచేయాలని డిమాండ్ చేశారు. పక్షవాతం కాళ్ళు, చేతులు విరిగి, రాడ్లు వేయించుకున్న వాళ్ళు, ఒక కన్ను కోల్పోయిన పాక్షిక అంధులు, నిజమైన చెవుడు ఉన్నవారు, మానసిక వికలాంగుల పెన్షన్లు మానవతా దృక్పథంతో తొలగించ రాదన్నారు. ఆసుపత్రికి వస్తున్న వికలాంగులకు త్రాగునీటి సదుపాయం, వీల్ చైర్, అల్పాహారం ఇతర సౌకర్యాలు కల్పించాలని, వైకల్య పరీక్షలకు హాజరయ్యే వైద్యులు సమయపాలన పాటించేలా చూడాలని, రీవెరిఫికేషన్ కోసం కడప, ప్రొద్దుటూరు ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్న దివ్యాంగులకు ప్రయాణం భత్యం, దినభత్యం చెల్లించాలని కోరారు. అర్హులకు అన్యాయం జరుగదని సూపరిండెంట్ హామీనిచ్చారన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కృష్ణమూర్తి, ఆసుపత్రి సిబ్బంది సూర్యనారాయణ, వెంకటసుబ్బయ్య, నాగరాజు, చంద్ర, రామకృష్ణ ,సాయి, సుధాకర్, రోశిరెడ్డి బాబు పాల్గొన్నారు.

మామిడి మొక్కలు పీకేసారని 7మందిపై కేసు నమోదు

విశాలాంధ్ర- సుండుపల్లె: మండల కేంద్రానికి సమీపంలోని రాచంవాండ్లపల్లె తూర్పు భాగాన ఎర్రపురెడ్డి ఆనందరెడ్డి పొలంలో మొక్కలు నాటుకుంటుండగా రాచంవాండ్ల పల్లెకు చెందిన వల్లెపు నారాయణ, అంజనమ్మ,ప్రసాద్ తో పాటు నాలుగురు మామిడి మొక్కలను లాగేసి నష్టం చేకూర్చాలని ఎర్రపురెడ్డి ఆనందరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

ఆదరణ పథకంపై సమావేశం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ప్రభుత్వం బిసి వర్గానికి చెందిన కులవృత్తులు, చేతి వృత్తిదారులకు ఆదరణ పథకానికి ప్రభుత్వం అందించే సహకారాన్ని వినియోగించుకోవాలని ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయా కులవృత్తులు, చేతివృత్తుల సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆదరణ పథకంలో భాగంగా అందించే సామాగ్రిపై సలహాలు సూచనలు తీసుకున్నారు. మండలంలోని అన్ని పంచాయతీలకు చెందిన నాయి బ్రాహ్మణ, రజకులు, వడ్డెరలు, మత్స్యకారులు, చేనేతలు, స్వర్ణకారులు, కమ్మరి, కుమ్మరి, మేదర, వడ్రంగి, కార్పెంటర్లు, బేల్దారులు, వాల్మీకి, బోయ, కల్లుగీత కార్మికులు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు తోపాటు అన్ని వర్గాల బీసీ నేతలు సమావేశానికి హాజరయ్యారు. ఆయా వృత్తులకు అవసరమైన పరికరాలలో సంఘ నాయకులు వివరించారు. వీటన్నింటినీ ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందచేస్తామని ఎంపీడీవో తెలియజేశారు.

గ్రామపంచాయతిలా వారిగా నివేదిక తయారు

విశాలాంధ్ర-ముద్దనూరు : మండలం నందు ఉపాధి హామీ ఉపాధి పథకం సోషల్ ఆడిట్ 19 రౌండ్ లో భాగంగా గురువారం ఎస్పిఆర్ కాంతయ్య ఆధ్వర్యంలో గౌరవ ఎంపీడీఓ అదేశ్యాల ప్రకారంఉపాధి హామీ సిబ్బంది, మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అందరితో కన్వర్జేషన్ మీటింగు జరిగినది. ఈ మీటింగ్ నందు. 1 .4 .2023, నుంచి 31.3. 2024. వరకు జరిగినటువంటి పనులకు సంబంధించిన కూలీల కర్చ్7.26 కోట్లు మెటీరియల్3.19 కోట్లు మొత్తము 10.46కోట్లు పేమెంట్లను గ్రామపంచాయతీలో క్షేత్రస్థాయికి వెళ్లి ఈరోజు నుండి 20.3.25 నుండి 28.3.25 వరకు పరిశీలించి గ్రామపంచాయతిలా వారిగా నివేదికను తయారు చేయగలరు. ఉపాధి కూలీలా పనులు, పిఆర్ బిల్డింగ్స్, హౌసింగ్ 90రోజులు, ఫారెస్ట్ నర్సరీ, పనులు జరిగినవి. ఈ పనులన్నీటిని అందరు సిబ్బంది గ్రామపంచాయతీలో దగ్గరుండి చూపించవలసిందిగా డిఆర్ శ్రీనివాసులు హరింద్ర తెలియజేశారు .ఈ మీటింగ్ నందు ఏ ఈ పి ఆర్ మునీకుమారు, హౌసింగ్ ఏఈ గురు రాజా ,ఏపీవోలు ఈసీలు, ఉపాధి సిబ్బంది,ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

అంకిశెట్టిపల్లి వైస్ సర్పంచ్ సురేష్ మృతి పార్టీకి తీరనిలోటు

విశాలాంధ్ర-మదనపల్లె : మదనపల్లె మండలం, అంకిశెట్టిపల్లె పంచాయతీ వైసీపి ఉప సర్పంచ్ సురేష్ బాబు అనారోగ్యంతో మృతి చెందడం పార్టీకి తీరని లోటని మదనపల్లె నియోజకవర్గం వైసీపీ సమన్వయ కర్త నిసార్ అహ్మద్ అన్నారు. గురువారం ఆయన వైసీపీ నాయకులతో కలిసి సురేష్ బాబు భౌతికకాయానికి వైకాపా పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చడంతో పాటు పార్టీ మీకు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నాయకుడిగా, అంకిశెట్టిపల్లి ఉపసర్పంచుగా సురేష్ బాబు విశేషమైన సేవలు అందించారన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న ఇలాంటి యువ నాయకుడిని కోల్పోవడం పార్టీకి తీరని నష్టమన్నారు. కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంకిశెట్టిపల్లి సర్పంచ్ శరత్ రెడ్డి, కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్, చిప్పిలి మల్లికార్జున రెడ్డి, కొత్తపల్లి మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం - ఆటో, స్కూటర్ ఢీ

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రానికి సమీపంలోని రాచంవాండ్లపల్లె రాయచోటి సుండుపల్లె ప్రధాన రహదారి మలుపు ప్రాంతంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆటో- ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో ద్విచక్ర వాహన దారునికి తీవ్ర గాయాలు అవడంతోపాటు కాలు రెండుగా విరిగిపోవడంతో హుటాహుటిన 108 వాహనం ద్వారా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని పాపన్నగారిపల్లె, పాలెంగడ్డకు చెందిన ఈశ్వరయ్య వయసు 30 సంబేపల్లికి పోతుండగా రాయచోటి నుండి సుండుపల్లె ప్రాంతానికి ఆటో ఢీ కొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

వ్యక్తిపై దాడి కేసు నమోదు

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల పరిధిలోని మడితాడు పంచాయతీ వానరాచపల్లి బిడికి చెందిన మూడే రాజశేఖర్ నాయక్ పై అదే గ్రామానికి చెందిన బుక్కే బ్రతుడా నాయక్ బుక్కే రాజశేఖర్ నాయక్,తో పాటు వారి భార్య, ముగ్గురు కలిసి రక్తపు గాయాలు అయ్యేల కొట్టరని బాధితుడు మూడే రాజశేఖర్ నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ముత్యాల శ్రీనివాసులు తెలిపారు.

క్షయ రహిత సమాజమే లక్ష్యం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : క్షయ రహిత సమాజమే లక్ష్యం అని టిబి సూపర్ వైజర్ ఆసియా పేర్కొన్నారు.క్షయ వ్యాధి అంతం మోడి పంతం కార్యక్రమంలో భాగంగా గురువారం అన్నమయ్య జిల్లా డిటిసిఒ. అధికారిణి డాక్టర్ శైలజ అదేశాల మేరకు చిట్వేల్ రోడ్డులోని బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆసియా మాట్లాడుతూ టిబి వ్యాధి నోటి తుంపర్ల ద్వారా ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుందన్నారు.రెండు వారాలకు పైబడి దగ్గు,రాత్రి పూట జ్వరం రావడం,ఛాతిలో నొప్పి రావడం,బరువు తగ్గడం,ఆకలి మందగించడం,గళ్లలో రక్తం రావడం లాంటి లక్షణాలు ఉంటే తక్షణమే దగ్గర లోని ప్రభుత్వ వైద్యశాలలోని టిబి వార్డుకువెళ్ళి గల్ల రీక్షలు చేయించుకోవాలన్నారు.గళ్ల పరీక్షలలో టిబి వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయితే ఆరు నెలలు పాటు మందులు వాడాలన్నారు.ప్రభుత్వమే ఆరు నెలల పాటు ఉచితంగా మందులు ఇస్తారన్నారు.అంతే కాకుండా నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఆరు నెలలు పాటు బ్యాంకు అకౌంట్ లో వేస్తారన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో టిబి యూనిట్ సూపర్ వైజర్, ఎంఎల్ హెచ్పి పరిమళ,ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రంపం మీదపడి వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర- మదనపల్లె : రంపం మీద పడడంతో వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారంములకలచెరువు మండలంలో జరిగింది. బాధితుని కుటుంబ సభ్యుల కథనం మేరకువేపూరుకోట పంచాయితీ, ఆవులపల్లి కి చెందిన శ్రీనివాసులు (50), భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తూ జీవనం చేస్తున్నాడు. పొరుగు గ్రామం బండమీదపల్లిలో భవనానికి మోల్డింగ్ వేయడానికి వెళ్లాడు. రంపంతో కొయ్యలు కట్ చేస్తుండగా పొరపాటున రంపం కాలు మీద పడడంతో కాలు రెండుగా తెగిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు108లో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించడంతో ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో తిరుపతి రుయాకు రెఫర్ చేశారు.

సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : ఈనెల 14వ తేదీ రాయచోటి అర్బన్ సిఐ గా బాధ్యతలు చేపట్టిన బి.వి.చలపతిని గురువారం స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్ నందు కాంగ్రెస్ పార్టీ రాయచోటి పట్ట ణం అధ్యక్షుడు షేక్.బాబా సర్దార్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాబా సర్దార్ మాట్లాడుతూ ట్రిపుల్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాల కారణంగా ప్రమా దాలు జరిగితే కుటుంబాలు రోడ్డున పడతా యని, రహదా రి భద్రతలను ప్రతి ఒక్కరూ పాటించేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు. మైనర్ బాలు రులు లైసెన్స్ లేకుండా, హెల్మెంట్ ధరించకుండా ద్విచక్రవాహ నాలు నడపడం నేరమని తెలిపి బుధవారం స్టేషన్ లో బాలురకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో సిఐని కాంగ్రెస్ నేతలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పఠాన్ ఇమ్రాన్, పఠాన్ ముబారక్, సయ్యద్ మునీర్ పాల్గొన్నారు

ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఎంపిడివో

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని జరిగిన గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడారు. వేసవిలో జాగ్రత్తలు పాటించాలని ఉపాధి కూలీలకు అందాల్సిన వేతనాలను వారి ఉపాధి కూలీల గుడారాలను అందించే విధంగా చూడాలని ఉపాధి ఏపీవో ఆదేశాలు ఇచ్చారు. అనంతరం తోట్లపల్లి పంచాయితీ ఎస్ డబ్ల్యూ పిసి సెంటర్లను పరిశీలన చేసి గ్రామీణ ప్రాంతాలలో పరిశుద్ధ పనులను, పంచాయతీ కార్మికుల ద్వారా గ్రామాలు శుభ్రంగా ఉంచాలని గ్రామీణ ప్రాంతాలలో చెత్తాచెదారాన్ని రోడ్లపై వేయడం అపరిశుభ్రంగా రోడ్లు ఉన్నాయని అలాంటి గ్రామాలపై అధికారులు దృష్టి పెట్టి గ్రామాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని పంచాయతీ కార్యదర్శులు తన సిబ్బంది ద్వారా పరిశుభ్రంగా ఉంచా లని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని గ్రామాలు పారిశుద్ధ పను లు లోపించకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అదేవిధంగా వేసవిని ఉద్దేశించి గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సమస్య లేకుండా చూసేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి విస్తరణ అధికారి ఈవోపీఆర్డి సురేష్ బాబు, ఉపాధి ఏపీవో హరికృష్ణ, ఈసీ జగన్మోహన్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు సచివాలయం, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఫార్మసీ ఉద్యోగ నియామకాయాలు
తాత్కాలికంగా నిలుపుదల

విశాలాంధ్ర-కడప : ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయం కడప జోన్-4 పరిధిలోని కాంట్రాక్ట్ ఫార్మసీ ఆఫీసర్ ఉద్యోగమునకు సంబంధించిన నియామక (నియామకపు నెం.02/2025 ప్రక్రియ హైకోర్టు నుండి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయబడినందున తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందని రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రామగిద్దయ్య పేర్కొన్నారు. హైకోర్టు యొక్క తదుపరి ఉత్తర్వులు వచ్చిన తర్వాత మాత్రమే నియామక ప్రక్రియ చేపడతామన్నారు. అధికారికంగా తదుపరి ఉత్తర్వులు వచ్చిన తర్వాత మాత్రమే, పరిస్థితిని సమీక్షించి,తదనుగుణంగా నిర్ణయాలు తీసుకోబడతాయన్నారు. ఈ విషయమును కాంట్రాక్టు ఫార్మసీ ఆఫీసర్ ఉద్యోగమునకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు తెలియజేయడమైనది. అంతవరకు అభ్యర్థులు హైకోర్టు ఉత్తర్వులను గౌరవించి, అధికారికంగా సమాచారం కోసం వేచి ఉండాలని కోరుతున్నాం.ఏదైనా అదనపు మార్గదర్శకాలు లేదా తాజా సమాచారం అందిన వెంటనే, అధికారికంగా తెలియజేస్తామన్నారు.హైకోర్టు నుండి ఉత్తర్వులు రాగానే తదుపరి చర్యలు చేపడతామని స్పష్టంగా తెలియజేయడమైనదని ఆర్డీ రామగుద్దయ్య తెలిపారు.

చిన్నారుల గుండె చప్పుడు సూపర్ స్టార్ మహేష్ బాబు
4,500 మంది చిన్నారులకు ఉచిత గుండె ఆపరేషన్లు పూర్తి

విశాలాంధ్ర- మదనపల్లె : వెండితెరపై సందేశాత్మక చిత్రాలు తీస్తూ నిజజీవితంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న సినీ హీరో మహేష్ బాబు చిన్నారుల గుండె చప్పుడు అని మదనపల్లె మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షుడు అబూబకర్ సిద్దిక్ అన్నారు. ఆంధ్ర హాస్పిటల్ సౌజన్యంతో మహేష్ బాబు ఫౌండేషన్ ద్వారా ఉచితంగా నిర్వహిస్తున్న చిన్నారుల గుండె ఆపరేషన్లు గురువారం నాటికి 4,500 పూర్తి చేసుకున్న సందర్భంగా మదనపల్లి సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యాన్స్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ చిన్నారుల గుండె చప్పుడుగా మహేష్ బాబును కొనియాడుతూ వేలాది కుటుంబాల్లో ఆనందం నింపారని పూలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా, పట్టణంలో అన్నదానం నిర్వహించారు. భవిష్యత్తులో మహేష్ బాబు పేరిట ఎన్నో సేవాకార్యక్రమాలు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో యోధ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు సతీష్, అఖిల్, యోధ అకాడమీ చిన్నారులు పాల్గొన్నారు.

పీఈటీ సుజాతను సస్పెండ్ చేయాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-తొండూరు: తొండూరులోని మహాత్మా జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో విద్యార్థినిల పట్ల అనుచితంగా, అసభ్యకరంగా ప్రవరిస్తున్న పీఈటీ సుజాతను వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బత్తల అరుణ్ డిమాండ్ చేశారు. ఆ మేరకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రిన్సిపల్ హరితారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రు లను కూడా సుజాత అసభ్యకరంగా మాట్లాడుతున్నారన్నారు. హేళనచేసి మాట్లాడుతుం డటంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా బాధపడుతున్నారన్నారు. చదువుకునే అర్హతమీకు లేదని,ఏమైనా కూలి పనులు చేసుకోండంటూ చులకనగా మాట్లాడుతుండటం బాధిస్తోందన్నారు. కులం, ప్రాంతం పేరిట దూషించడమే కాకుండా వారిని చిత్రవధ చేస్తున్నట్లు విద్యార్థినిలు తమకు తెలియజేశారన్నారు. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అప్పటికీ స్పందించని పక్షంలో విద్యార్థులతో కలిసి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయాలి: కాంగ్రెస్ ఇన్‌చార్జి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో రేషన్ బియ్యాన్ని వినియోగదారుల ఇంటి వద్దకే పంపిణీ చేయాలని పులివెందుల కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి ధ్రువకుమార్‌రెడ్డి పేర్కొ న్నారు. ఆ మేరకు పులివెందుల ఆర్డీవో కార్యాలయంలో గురువారం ఆర్డీవో చెన్నయ్యను ఆయనతో ఆటు కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు అనిల్‌కుమార్‌రెడ్డిలు కలుసుకుని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ ఇంటి వద్దకే అందిస్తున్నారని, ఒక్క పులివెందుల పట్టణంలో మాత్రం అలా జరుగలేదన్నారు. ఇందుకు స్పందించి ఇంటి వద్ద రేషన్ ఎందుకు పంపిణీ చేయని డీలర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే డీకేటి పట్టాలకు సంబంధించి ధనికులు పేదలను బినామీలుగా పెట్టుకుని ప్రభుత్వ భూములను సొంతం చేసుకుంటున్నారని వాటినీ పరిశీలించి తగిన చర్యలు తీసుకుని వాటిని పేదలకు అందివ్వాలని కోరారు. పులివెందుల మున్సిపాలిటీలో చాలాచోట్ల ప్రభుత్వ స్థలాలను ఆక్రమించారని వాటిపైన తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తిచేశారు. ఇందుకు ఆర్డీవో సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో వారితో పాటు బిసి నాయకుడు నాగరాజు పాల్గొన్నారు.

వరి పంటలను పరిశీలించిన జిల్లా రైతు సంఘం అధ్యక్షులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలంలోని కామనూరు గ్రామంలో ఆర్ఎన్ఆర్ 15048 రకం వరి విత్తనాలను ఖాజీపేటలోని అన్నపూర్ణ ట్రేడర్స్ నుండి ఏడు మంది రైతులు 75 ప్యాకెట్లు విత్తనాలు తెచ్చి 75 ఎకరాల్లో సాగు చేశారు. అయితే కంపెనీ వారు చెప్పిన విధంగా ఆ విత్తనాలు కాకుండా నకిలీ విత్తనాలు ఇవ్వడం వల్ల పైరు పూర్తిగా తాలుతో నిండి దిగుబడి సగానికి సగం తగ్గిపోతుంది అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం నాడు క్షేత్ర స్థాయి పరిశీలనకు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి, జిల్లా సమితి సభ్యులు వీరనారాయణరెడ్డి తో కలిసి పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడారు. రైతులు చెప్పిన ప్రకారం మాకు ఆర్ఎన్ఆర్ కంపెనీ విత్తనాలు అని చెప్పి అవి కాకుండా వేరే విత్తనాలు ఇవ్వడం వల్ల వరి నాటిన నాటినుండి అనేక రకాల పురుగు మందులు వాడినప్పటికీ పైరు ఏపుగా పెరగక దిగుబడి సగానికి సగం తగ్గిపోతున్నదని, పెట్టుబడులు ఎకరాకు 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టామని తమకు పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి కనపడడం లేదని రైతులు వాపోయారు. ఈ రైతులలో ఆర్.మల్లికార్జున రెడ్డి తనకున్న పొలంతో పాటు దాదాపు 35 ఎకరాలు కౌలుకు తీసుకుని పైరు సాగు చేసినట్లు తెలిపారు. వాస్తవంగా పైరు పరిశీలన చేసినప్పుడు అదే కంపెనీ ఒరిజినల్ కంపెనీకి చెందిన వరి సాగు చేసిన రైతుకు పంట బాగా దిగుబడి వచ్చే విధంగా ఉన్నది అదే రోజు ఆర్ఎన్ఆర్ 15048 వరి నాటినప్పటికీ పైరు పెరగక కంకులన్నీ తాలుతో నిండి ఉన్నవి. ఆ విధంగా పైరు ఉంటే దిగుబడి ఎట్లా వస్తుందని రైతుల ఆవేదనను అర్థం చేసుకుని వ్యవసాయ అధికారులు, సైంటిస్టులను పిలిపించి ఆ విత్తనాల నిగ్గు తేల్చాలని, ఆ కంపెనీ పైన చర్యలు తీసుకోవాలని రైతులకు నష్టపోయిన మొత్తాన్ని పరిహారం రూపంలో చెల్లించే విధంగా వ్యవసాయ అధికారులు చూడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట నకిలీ విత్తనాల వల్ల నష్టపోవడం చాలా బాధాకరమని కంపెనీ ఈ రకమైన నకిలీ విత్తనాలు అమ్మడం క్షమించరాని నేరమని రైతులకు న్యాయం జరిగే విధంగా

శ్రీ షిరిడి సాయి డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణంలోని శ్రీ షిరిడి సాయి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యములో గురువారం రక్తదాన శిబిరమును నిర్వహించారు. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా జమ్మలమడుగు తహశీల్దార్ శ్రీనివాసులు రెడ్డి పాల్గొని రక్తదానం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో ప్రొద్దుటూరు సురక్ష బ్లడ్ బ్యాంక్ వారు, కళాశాల కరస్పాండెంట్ శ్రీమతి హైమావతి, డైరెక్టర్ సంజీవ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీమతి సుదర్శనమ్మ, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ద్వారకానాథ్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో లెక్చరర్లు, విద్యార్థులు, స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు పంపిణీ

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రం లోని పంచాయతి కార్మికులుకు, గురువారం కూటమి నాయకులు పంచాయతి సెక్రటరీ రామ్మోహన్ తో కలిసి పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచా యతి నందు పారిశుధ్య కార్మికులు పాత్ర చాలా ముఖ్యమైనదన్నారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శివరాం నాయుడు, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ స్వామి, జనసేన నాయకురాలు రెడ్డి రాణి పాల్గొన్నారు.

బ్రహ్మంగారి ఆలయ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం :పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో భక్తులు సమర్పించుకున్న కానుకలు ద్వారా హుండీలో లెక్కించగా ఆలయానికి వచ్చిన ఆదాయం రూ.20,15,750లు ఆదాయం వచ్చినట్లు మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. ఈ హుండీలను ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, పర్యవేక్షణలో దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ జనార్ధన్ భక్తుల మధ్య బహిరంగంగా 7 హుండీలను లెక్కించారు. ఈ కార్యక్రమానికి దివంగత మఠాధిపతులు కుమారులు, వెంకటాద్రి స్వామి భద్రయ్య స్వామి, వీరభట్లమయ్య దత్తాత్రేయ స్వామి దివంగత మఠాధిపతులు రెండో భార్య మారుతి మహాలక్ష్మి, ఆంధ్ర ప్రగతి బ్యాంక్ సిబ్బంది, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

చిన్న పిల్లలను తీర్చి దిద్దడంలో
కార్యకర్తల పాత్ర కీలకం : సిడిపిఓ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అంగన్‌వాడి కేంద్రాలకు వచ్చే చిన్న పిల్లలను మంచి నడవడికలోకి తీసుకురావడంలో అంగన్ వాడి కార్యకర్తల పాత్ర కీలకం అని సిడిపిఓ టిపి సౌభాగ్యమ్మ, ఏసిడిపిఓ టి. సరళాదేవి పేర్కొన్నారు. రైల్వేకోడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఓబులవారిపల్లి మండలం ముక్కావారిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అంగన్‌వాడి కార్యకర్తలకు పోషణ బి,పడాయి బి పై జరిగిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఆదేశాల మేరకు అంగన్ వాడి కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. పోషణ బి పడాయి బి కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు అక్షర భ్యాసం నేర్పించడం కార్యక్రమం ప్రత్యేకత అన్నారు. ఇసిసిఇ పై అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమం మూడు రోజుల పాటు జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అంగన్ వాడి సూపర్ వైజర్ లు సి అనసూయమ్మ, ఎన్ గుణవతి,ఎం నిర్మల, కె యశోద, అంగన్ వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు హోమాలు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రానికి సమీపం లోని బండకాడ ఈడిగపల్లె సమీ పంలో వెలిసి ఉన్న శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో తిరుణాల మహోత్సవంలో భాగంగా ఉదయం నుండి ప్రత్యేక పూజలు,హోమాలు నిర్వహిం చారు. రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో ఆలయ ప్రాంగణం సుందరంగా ముస్తాబయింది నేటి ఉదయం పూజలు అభిషేకాలు, మహా మంగళ హారతి,పుట్టమన్ను తేవడం రేపు రాత్రికి రంగురంగుల విద్యుత్ దీపాలంకరణతో చాందిని బండ్లు కట్టి అంగరంగ వైభవంగా తిరుణాల మహోత్సవం జరగనుంది, గంగమ్మ తల్లిని దర్శించుకునేందుకు మండల కేంద్రంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందుతారు.

దివ్యాంగుల కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవ సమితి ఆధ్వర్యంలో రంజాన్ మాసం పురస్కరించుకొని 25 మంది దివ్యాంగుల కుటుంబాలకు రంజాన్ తోఫాను మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్లో పంపిణీ చేశారు. చాపాడు మండలం మదూరు గ్రామానికి చెందిన కట్టుబడి అబ్దుల్ రసూల్ కుమారులు మహబూబ్ బాషా, చాంద్ భాషా వారి సహకారంతో రంజాన్ మాసం పురస్కరించుకొని దివ్యాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ రంజాన్ మాసం దివ్యాంగులు అందరూ డబ్బులేని కారణంగా ఈ వేడుకకు దూరం కాకూడదని గొప్ప మనసుతో ఆలోచించి చాంద్ భాషా దివ్యాంగులకందరికీ రంజాన్ తోఫా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్, రమీజా, ఖాజా, వెంకటలక్ష్మి, మున్నూరు భాష, ఆసిఫ్, పవన్, దివ్యాంగులు పాల్గొన్నారు.

అంగన్వాడి టీచర్లకు శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు ప్రాజెక్ట్ పరిధిలోని జమ్మలమడుగు మండలంలోని 48 మంది మరియు పెద్దముడియం మండలంలోని 45 మంది అంగన్వాడి టీచర్లకు 3 రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జమ్మలమడుగు సిడిపిఓ ఎస్.రాజేశ్వరి దేవి పేర్కొన్నారు.గురువారం జమ్మలమడుగు పట్టణంలోని ఐసిడిఎస్, వెలుగు కార్యాలయంలో శిక్షణా తరగతులను నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ రాజేశ్వరి దేవి మాట్లాడుతూ పోషణ కోసం పోషకాహార మద్దతు మరియు 3 నుండి 6 సంవత్సరాల వరకు ప్రారంభ బాల్య సంరక్షణ, విద్య మరియు 0 నుండి 3 సంవత్సరాలు వరకు ప్రారంభ ప్రేరణ తదితర అంశాల పై ట్రైనింగ్ చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సైరా బాను, గౌసియా, హేమలత, సునీత, అంగన్వాడీలు పాల్గొన్నారు.

మీసేవ కేంద్రాల సర్వీసుల పునరుద్ధరణపై హర్షం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : గత ప్రభుత్వ హయాంలో మీసేవ కు ఉన్న పలు సర్వీసులను తొలగించి సచివాలయాలకు కేటాయించిన విషయం విధితమే. కాగా ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఐటీ శాఖ మంత్రి తిరిగి పునరుద్ధరించడంపై పట్టణంలోని మీసేవ కేంద్రాల నిర్వహకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం మీ సేవ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేంద్రబాబు మాట్లాడుతూ మీసేవ కేంద్రంలో సేవలకు సంబంధించి పలు సర్వీసులు తొలగించడం వలన ఆర్థికంగా తాము ఇబ్బందులు ఎదుర్కొన్నామని అయితే తమకు తిరిగి సర్వీసులు పునరుద్ధరించడంపై చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ మేరకు లోకేష్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీసేవ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

మినరల్ వాటర్ చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర -ఒంటిమిట్ట:స్థానిక సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన మినరల్స్ కూల్ వాటర్ చదివేంద్రాన్ని గురువారం ఈ ఓఆర్ డి కె ఆర్ ఎంప్రసాద్ సర్పంచ్ సుజాత లు ప్రారంబించారు. యాపరాల నారాయణమ్మ తులసీ జ్ఞాపకార్థం వారి వారసులు నర్సింహులు మినరల్ కూల్ వాటర్ ఫ్రిజ్ నువిరాళం ఇచ్చారు దాతను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్ మాజీ సర్పంచ్ నరసింహులు ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు వైస్ చైర్మన్ కట్టా యానాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పురపాలికలకు రూ.7.22కోట్ల ప్రత్యేక నిధులు

ఎమ్మెల్యే 'ఆది' చొరవతో మంజూరు-రూ.5.17 కోట్లు ఎర్రగుంట్లకు..రూ.2.5కోట్లు జమ్మలమడుగుకు

ప్రభుత్వ విప్ 'చదిపిరాళ్ల' సూచనలతో పనులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఎర్రగుంట్ల, జమ్మలమడుగు పురపాలికల్లో అభివృద్ధి పనులకు ఏకంగా రూ.5.5 కోట్ల మేర నిధులు మంజూరయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి చొరవతో ఎర్రగుంట్ల పురపాలికకు రూ. 3కోట్లు, జమ్మలమడుగుకు రూ. 2.5 కోట్లు, ఎల్ఆర్ఎస్, బీపీఎస్ (పీనలైజేషన్, బిల్డింగ్ లే అవుట్ రెగ్యులరేషన్) నిధులు మంజూరు చేస్తూ పురపాలిక శాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధులతో సిమెంటు రోడ్లు, నీటి సరఫరా, మురుగు కాలువలు, వీధి దీపాల అమరిక వంటి పనులు చేపట్టనున్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అమృత్ స్కీమ్ ద్వారా ఎర్రగుంట్లలోని ఎన్టీఆర్ కాలనీలో వివిధ పనులు చేపట్టేందుకు వీలుగా రూ. 2.17 కోట్లు కూడా మంజూర య్యాయి. ఇదే కాలనీలోని టిడ్కో గృహ సముదాయాల్లో రూ. 8.14కోట్లతో పనులు జరుగుతున్న సంగతి తెలిసిందే. పట్టణ పరిధిలో కూడా ప్రస్తుతం రూ. 4కోట్ల మేర అభివృద్ధి పనులు కొనసా గుతున్న సంగతి కూడా విదితమే. తాజాగా మరిన్ని రూ. కోట్లు మంజూరు కావడంతో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన వేగంగా జరిగే అవకాశాలు ఏర్పడ్డాయి.

ఎమ్మెల్యే సూచనల మేరకు పనులు: కమీషనర్

పురపాలికకు మంజూరైన ప్రత్యేక నిధులను ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సూచనల మేరకు అభివృద్ధి పనులకు వెచ్చించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ శేషఫణి తెలిపారు.

పోషణభి. బడాయి బి. కార్యక్రమంపై శిక్షణ

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని హసనాపురం పంచాయతీ కొండవాండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లక్కిరెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో అంగనవాడి టీచర్లకు పోషణభి. బడాయిబి. కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగనవాడి సూపర్వైజర్లు సుజాతమ్మ. పద్మజ రాణి. హుసేనమ్మలు మాట్లాడుతూ గురువారం నుంచి ఈ నెల 20 గురువారం నుంచి శనివారం వరకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.మొదటిరోజు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ పోషణభి బడాయి బి ముఖ్య ఉద్దేశం. బిడ్డ పుట్టినప్పుడు నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలకు ఆరోగ్యం. మరియు వారి విద్య అనేది ఎంతో అవసరం అనేది పుట్టిన బిడ్డ నుండి 3 సంవత్సరాలు లోపు పిల్లలకు నావచేత అనే 3నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు ఆధార్ షీలా అనే కార్యక్రమం ద్వారా ఐదు రకాల అభివృద్ధిల గురించి అంగన్వాడి టీచర్లకు మూడు రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. మండలంలోని అంగన్వాడి టీచర్లను రెండు గ్రూపులుగా ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర - ఒంట ిమిట్ట : అంగన్వాడి కార్యకర్తలకు సోషల్ బి పడాయిబి శిక్షణ తరగతులు స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో గురువారం నుంచి ప్రారంభించారు ఈనెల 23 వరకు రెండు రోజులు పాటు ఈ శిక్షణ తరగతులు ఉన్నాయిఈ కార్యక్రమంలో బాలింతలు చిన్నారులకు పోషక విలువలు ఆహారం అందించడంపై నిర్వ హించారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల సూపర్వైజర్ బి పద్మ జ సిద్ధవటం మండల సూపర్వైజర్లు వరలక్ష్మీదేవి శ్రీవిద్య పాల్గొన్నారు.

బిజెపి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

విశాలాంధ్ర- ఒంటిమిట్ట:వైయస్సార్ కడప జిల్లా బిజెపి అధ్యక్షులు వెంకట సుబ్బారెడ్డి ని గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన ఒంటిమిట్ట మండల అధ్యక్షులు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు. మండలంలో ప్రతి గ్రామానికి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని వెంకట సుబ్బారెడ్డి భాను ప్రకాష్ రాజు కు తెలియజేశారు.

దాతృతం చాటుకున్న షేక్ ఆర్తీఫుల్లా

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలోని 2025 -26 వార్షిక సంవత్సరానికి గాను గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం అన్నమయ్య జిల్లా పంచాయతీ అధికారి షేక్ మస్తాన్ వలీ అధ్యక్షతన జరిగిన టోల్ గేట్ వేలంపాటలో బస్టాండ్ నందు చిరు వ్యాపారస్తులు, ఆటోలు, లారీలు, తోపుడు బండ్లు, వాహనాలకు టోల్ గేట్లు ను టీడీపీ నాయకులు షేక్ ఆర్తీఫుల్లా తన సొంత నిధులతో 1,55,000 రూపాయలను తన సొంత నిధులతో గ్రామ పంచాయతీకి చెల్లించి చిరు వ్యాపారుల పట్ల దాతృత్వం చాటుకున్నారు. అనంతరం టీడీపీ నాయకులు షేక్ అరిఫుల్లా మాట్లాడుతూ పేద రైతులు చిరు , తోపుడు బండ్లు, గ్రామాలలో రైతులు పండించిన కూరగాయల వ్యాపారస్తుల పట్ల గేట్ చెల్లించకుండా వ్యాపారాలు చేసుకోవాలన్నారు. రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, తన సోదరుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డిల సూచనల మేరకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీలోని అధికారులు చిరు వ్యాపారస్తులు, తోపుడు బండ్లు, యజమానులు షేక్ అరిఫ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా డి.పి.ఓ. షేక్ మస్తాన్ వలి, ఇంచార్జ్ ఎంపీడీవో ఉషారాణి, సర్పంచ్ అహల్య , ఉప సర్పంచ్ రాజారెడ్డి, పంచాయతీ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, సిబ్బంది ప్రసాద్, హరీష్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి హామీ

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లిలో తాగునీటి సమస్యకు పరిష్కారం అందిస్తామని టిడిపి జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయచంద్రారెడ్డి హామీనిచ్చారు. స్థానిక ఎస్సీ కాలనీలో మంచినీటి సమస్య నెలకొనడంతో వెంటనే స్పందించిన ఆయన సొంత ఖర్చులతో ట్యాంకర్ ద్వారా మంచినీటిని సరఫరా చేయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ వైఫల్యం కారణంగానే వేంపల్లె పంచాయతీ పరిధిలో అక్కడక్కడ తాగునీటి సమస్య తలెత్తుతోందన్నారు. ప్రస్తుతం కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని సమస్యలు పరిష్కరించేందుకు సిద్దంగా ఉందన్నారు. వేసవి కావడంతో తాగునీటి సమస్య ఉంటుందన్నారు. అయితే నీటి ఎద్దడి ప్రాంతాలను గుర్తించి అక్కడ మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు అధికారం యంత్రాం గం సిద్దంగా ఉందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని జయచంద్రారెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శివకృష్ణారెడ్డి, ఆదిత్యారెడ్డి, కమటం హరికుమార్రెడ్డి, కంతూరి వెంకటేష్, సురేష్, గణేష్లు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశానికి గడువు పెంపు

విశాలాంధ్ర-నందలూరు : జ్యోతిబాపూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల (బాలికలు), నందలూరు నందు 5వ, 6వ మరియు ఇంటర్మీడియట్ తరగతులలో ప్రవేశాలకు గడువును మార్చి 15 నుండి మార్చి 25 వ తేదీ వరకు పొడిగించడమైనది. ఔత్సాహికులు mjpapbcwreis.apcfss.in వెబ్‌సైట్ నందు పొందు పరిచిన ఖాళీలను చూసి దరఖాస్తు చేసుకోగలరని ప్రిన్సిపాల్ నాగేశ్వరి తెలిపారు. నందలూరు పాఠశాల, కళాశాల యందు అధునాతన పద్దతిలో అనుభవజ్ఞులు అయినటువంటి ఉపాధ్యాయుల ద్వారా విద్యాబోధన, ఉచిత కంప్యూటర్ విద్యా, లైబ్రరీ, లాబ్స్, సబ్జెక్టు క్లబ్స్, రుచికరమైన పౌష్ఠిక ఆహారం, ఆహ్లాదకరమైన వాతావరణం, జాతీయ అంతర్జాతీయ క్రీడా పోటీలకు తర్ఫీదు మరియు విశాలమైన క్రీడా ప్రాంగణం వంటి సదుపాయాలు కలవు. ముఖ్య గమనిక ఏమనగా ఆన్లైన్‌లో అప్లై చేసి పరీక్ష రాసి ఉతీర్ణులైన వారికీ మాత్రమే పాఠశాలలో మరియు కళాశాలలో అడ్మిషన్స్ ఇవ్వబడును.

హిందు, ముస్లింలకు ఉగాది, రంజాన్ ఆదర్శమైన పండుగలు

విశాలాంధ్ర- పీలేరు:: -హిందు, ముస్లిం సోదరులకు ఉగాది, రంజాన్ ఆదర్శమైన పండుగలని పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా పేర్కొన్నారు. పవిత్రమైన ఉగాది, రంజాన్ పండుగలను పురస్కరించుకొని పీలేరు పట్టణంలోని పలు ఆలయాలు, మసీదులలో ఆయా పరిసర ప్రాంతాలలో పంచాయతీ కార్మికులు పరిశుభ్రం గా ఉంచాలని పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా సూచించారు. రెండు పండుగలు రావడం శుభపరిణామమని, హిందూ, ముస్లిం సోదరుల ఐక్యత కలయిక ఈ పండుగలే నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లోవార్డు మెంబెర్ విక్టరీ వెంకటరమణ రెడ్డి,, అభిద్,సానిటరీ ఇన్స్పెక్టర్ నౌషాద్, మేస్త్రి ఉప్రతాప్ రెడ్డి,భాస్కర్,రాము,ఎలక్ట్రీషియన్ ముబారక్,జీలని అసిఫ్ లు పాల్గొన్నారు

శివోహం అన్నప్రసాద సేవా సంఘంకు విరాళం

ప్రొద్దుటూరు-ప్రొద్దుటూరు: హైదరాబాద్ కు చెందిన తప్పెట ఓబాయిపల్లి మోహన్ రెడ్డి బంధువులు రాచమల్లు సుధ, నేటపల్లి విజయలక్ష్మి, లింగారెడ్డి భారతి, లింగందిన్నె శారద శివోహం అన్నప్రసాద సేవా సంఘంకు 3లక్షల రూపాయల విరాళం అందజేశారు. గురువారం స్థానిక సూపర్ బజార్ రోడ్డు లోని స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో వారి తరపున తప్పెట ఓబాయిపల్లి మోహన్ రెడ్డి శివోహం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శివోహం అన్నప్రసాద సేవా సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ శివోహం అన్నప్రసాద సేవా సంఘానికి ఎవరు ముందుకు వచ్చినా స్వాగతిస్తామని, వారు ఇచ్చిన సొమ్మును పారదర్శకంగా సద్వినియోగం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, విజయకుమార్, దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణ కోసం విస్తృతంగా చర్యలు



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థ మలేరియా విభాగం ఆధ్వర్యంలో దోమల నివారణ కోసం విస్తృతంగా చర్యలు చేపట్టారని మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. కమిషనర్ మనోజ్ రెడ్డి ఆదేశాల మేరకు కడప నగరంలో దోమల ఉత్పత్తి తగ్గించడంలో భాగంగా కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. అల్మాస్ పేట అక్కయ్య పల్లి ప్రాంతాలలో ఫాగింగ్ నిర్వహించినట్లు తెలిపారు. పకీరుపలి అక్కయ్య పల్లి ప్రాంతాల్లో స్ప్రేయింగ్ నిర్వహించడం జరిగిందన్నారు.. ఓంశాంతి నగర్, చౌటుపల్లి, మారుతి నగర్ మరియు నబీ కోట ప్రాంతాల్లో డీసిల్టింగ్ చేయడం జరిగిందన్నారు. నీళ్లు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమలు ఉత్పత్తి కాకుండా ఉండటానికి ఆయిల్ బాల్స్ నాగరాజుపేట మరియు 7 రోడ్స్ ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడం జరిగిందన్నారు. ఇలా నగరపాలక సంస్థలోని అన్ని ప్రాంతాలను మలేరియా నివారణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరంలో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంగిస్తూ పూర్తి స్థాయిలో పాఠశాలలు నిర్వహిస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని డీఈఓకి ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు అఖిరానందన్ గురువారం వినతిపత్రం అందజేశారు. రాష్టంలో తీవ్ర ఉష్ణోగ్రతను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్నం వరకు పాఠశాలలు నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసినా ప్రభుత్వ నిబంధనలను ఖాతరు చేయని విద్యాసంస్థలకు షోకాజ్ నోటీసు జారీ చేసి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కడప నగరంలో ఎండ తీవ్రత 36 డిగ్రీల నుండి 40 డిగ్రీ లు ఉన్నా ఏమాత్రం విద్యార్థుల ప్రాణాలు, మానసిక ఆరోగ్యం పరిస్థితులు లెక్క చేయకుండా పాఠశాలలు పూర్తి స్థాయిలో నిర్వహిస్తున్న నారాయణ శ్రీచైతన్య ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోని సీజ్ చేయాలని కోరారు. ఫీజులు వసూల్ చేయడంలో ముందు చూపున్న కార్పొరేట్ విద్యాసంస్థలకు విద్యార్థుల మానసిక ఆరోగ్యం స్థితిగతులు పట్టవా కనపడవా అని పేర్కొన్నారు. ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకొని నడుచుకోవాలని అన్నారు. లేని ఎడల అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యలో ఉద్యమం ఉధృతం చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర ఉపాధ్యక్షులు రాజేష్, శమంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

మాలలకు అన్యాయం చేయవద్దు

విశాలాంధ్ర-కొండాపురం: ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత అన్నదమ్ముల మాదిరి కలిసి ఉండే మాల-మాదిగలను ఎస్సీ వర్గీకరణ పేరుతో విడదీసి మాల జాతిని తీరని అన్యాయం చేస్తున్నారని మాల మహానాడు నాయకులు మనోహర్ బాబు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కూడా తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టి మాలలకు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. తరువాత వచ్చిన ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని పక్కన పెట్టడం జరిగింది. మళ్ళీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావడం ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టం జరిగింది. దీనితో వర్గీకరణ అంశం తెరపైకి రావడం తో ఎస్సీ కులం లో మాలలు అధిక సంఖ్య లో జనాభా ఉన్నప్పటికీ తక్కువగా చూపిస్తూ మాలలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ వద్దు ఐక్యత ముద్దు అని నినాదాలు చేశారు. ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్తే మాలల సత్తా ఏమిటో ప్రభుత్వం నకు తెలియచేస్తామని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ మీనాకు వినతిపత్రం అంద చేశారు.

ఏకగ్రీవంగా పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎంపీడీవో వెంకటరమణయ్య, ఈఓపీఆర్‌డీ రంతుల్లయ్య నేతృత్వంలో గురువారం ఎర్రగుంట్ల మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా వలసపల్లె పంచాయతీ కార్యదర్శి ఎస్.బ్రహ్మయ్య, తిప్పలూరు గ్రామ డిజిటల్ అసిస్టెంట్ ఎ.చందన్ ఉపాధ్యక్షులుగా తుమ్మలపల్లె కార్యదర్శి కె.వి.భానుప్రశాంత్ జనరల్ సెక్రటరీగా, పెదనపాడు కార్యదర్శి శివశంకర్‌రెడ్డి గౌరవాధ్యక్షులుగా, ఇల్లూరు పంచాయతీ కార్యదర్శి ఎల్.మహేశ్వరి మహిళా అధ్యక్షురాలుగా, నిడిజువ్వి డిజిటల్ అసిస్టెంట్ వి.నరేష్ కోశాధికారిగా ఎన్నిక కాగా నరేంద్ర, బి.కృష్ణ, జాఫర్‌వల్లి సలహాదారులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని వెంకటరమణయ్య, రంతుల్లయ్య అభినందించారు.

2కె25 సదస్సుకు అపూర్వ స్పందన

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మేనేజ్మెంట్ విభాగపు ఆధ్వర్యంలో గురువారం బిజినెస్ క్విజ్, ఆడ్ జాబ్, యంగ్ మేనేజర్, పేపర్ ప్రజెంటేషన్ వంటి అంశాలపై నిర్వహించిన సాయి సమన్వయ-2కె25 కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ బి.శంకర్ నాయక్ ప్రొఫెసర్ అండ్ డీన్, విశ్వం ఇంజనీరింగ్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, మేనేజ్మెంట్ విభాగ అధిపతి డాక్టర్ కే.ఇంతియాజ్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ వ్యవస్థను పటిష్టపరిచి ఉత్పాదన పెంచడంలో మేనేజ్మెంట్ విభాగం కీలకమైనదని కాలేజీ స్థాయిలోనే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా వైవిధ్యమైన ఆలోచనలతో కొత్త ఆలోచనలకు, ఆవిష్కరణలకు అవకాశం ఉంటుందని వివరించారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కామర్స్, అకౌంటెన్సీ, బిజినెస్, బ్యాంకింగ్, మార్కెటింగ్ వంటి పలు విభాగాలలో మేనేజ్మెంట్ విద్యార్థుల పాత్ర కీలకమని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శంకర్ నాయక్ ను కళాశాల యజమాన్యం సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ విభాగాధిపతి ఇంతియాజ్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

27న ఉపసర్పంచ్ ఎన్నికలు



విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని తుమ్మలపల్లె, చిర్రాజుపల్లె గ్రామ పంచాయతీల ఉపసర్పంచ్ ఎన్నికను ఈ నెల 27న చేపట్టనున్నారు. ఏదేని కారణాలతో ఆ రోజు ఎన్నిక ఆగితే మరుసటి రోజు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఉత్తర్వులు ఇచ్చింది. ఆయా గ్రామ పంచాయతీల ఉప సర్పంచ్‌లు వివిధ కారణాలతో తమ పదవులకు రాజీనామాలు సమర్పించి ఉండడంతో ఎన్నికల సంఘం తాజాగా వాటి భర్తీకి చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా ఈఓపీఆర్‌డీ రంతుల్లయ్య మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశానుసారం ఉపసర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

ముస్లింలకు ఈవో ఇఫ్తార్ విందు ఏర్పాటు

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది, ముస్లిం సోదరులకు పంచాయతీ ఈవో వై. గురు మోహన్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. బుధవారం సాయంత్రం ఒక్క పొద్దు తీర్చుకునే సమయంలో ముస్లిం సోదరులను ఉద్దేశించి పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సిబ్బంది, ముస్లిం సోదరులు, పీలేరు పట్టణంలోని ఉన్న ఐదు సచివాలయ సిబ్బంది తోపాటు రంజాన్ పండుగ సందర్భంగా ఆయన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉంటూ, ఫిత్ర, జకాత్, దానధర్మాలు చేస్తూ ఉంటారని పండుగలు వారి జీవన స్రవంతిలో భాగమై జాతీయతకు సాంస్కృతి వికాసానికి దోహదం చేస్తాయని ఆయన కొనియాడారు.

అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ

విశాలాంధ్ర-రాయచోటి: అంగన్వాడీ కార్యకర్తలకు పోషణభీ పడాయిభీపై శిక్షణ కార్యక్రమం ఈనెల 20 నుండి 22వ తేదీ వరకు రాయచోటి మండలంలోని గొర్లముదివీడు గ్రామం నందు జడ్పీహెచ్ స్కూల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఏసిడిపిఒ సుగుణ మాట్లాడుతూ నవ చేతన, ఆదర్శీల కార్యక్రమాల గురించి తెలుసుకోవడమే పోషణభీ పడాయి భీ ట్రైనింగ్ యొక్క ఉద్దేశమని, ఇందులో భాగంగా నూతన విద్యా విధానం 2020 సంవత్సరం పాఠ్య ప్రణాళికలలో నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా నవచేతన కార్యక్రమం అనేది 0నుండి 3సంవత్సరాల పిల్లల్లో వారి యొక్క అభివృద్ధి మైలురాళ్లను గమనించడానికి ప్రతినెల నిర్వహించే కార్యక్రమాలు అన్నారు. తల్లిదండ్రులను అంగన్వాడి కార్యకర్తలను ఆశా కార్యకర్తలు ఈ పిల్లల గురించి శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆదర్శ శీలా కార్యక్రమం 3 నుంచి 6 సంవత్సరాల వయసు పిల్లలలో ఉన్న దివ్యాంగుల పిల్లలను, అదేవిధంగా ఈ వయసు పిల్లలలో అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ కార్యక్రమాల ద్వారా ఐదు రకాల అభివృద్ధిలను పెంపొందించడం కోసం ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఐసిడిఎస్ సూపర్వైజర్ లు, అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు.

కులం పేరుతో అధికారుల పైన ఆరోపణలు తగవు

ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెలఅమృత్ తేజ

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు మండలంలోని ఉన్నతాధికారుల పై గత కొంత కాలంగా 'కులం పేరు' అడ్డం పెట్టుకొని కొంతమంది నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు అని అటువంటి వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ ఖండించారు. అధికారులు అంటే ఓ కులానికో ఓ పార్టీకో లేదా ఒక మతానికి లోబడి పని చేయరు అని వారికి ప్రజలంతా ఒక్కటే అని తెలిపారు. తమకు న్యాయం జరగలేదని తాము చెపితే పనులు చేయలేదని అధికారుల మీద బురద చల్లడం ఎంతవరకు సమంజసం కాదు అని దీన్ని ఎన్.ఎస్.యూఐ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాము అని అన్నారు. అధికారులు నిజంగా బాధితులకు అన్యాయం చేస్తుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగే విధంగా చేయాలి కానీ అధికారులు కులాన్ని కించపరిచినట్టు చిత్రీకరించడం సబబు కాదన్నారు.

డీఎల్పిఓ తీరుకి నిరసనగా ధర్నా

విశాలాంధ్ర-రామసముద్రం: మదనపల్లి డీఎల్పిఓ నాగరాజ తీరుకి నిరసనగా గురువారం మండలంలోని చెంబకూరు పంచాయతీ కార్యాలయం వద్ద స్థానికులు ధర్నా నిర్వహించారు గ్రామపంచాయతీ వేలంపాటలో పాల్గొనేందుకు డీఎల్పిఓ వచ్చాడు అయితే ఇక్కడ పలు సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించిన తర్వాత వేలంపాట నిర్వహించాలని స్థానికుల డిమాండ్ చేశారు డీఎల్పిఓ నాగరాజ సమస్యలు ఇక్కడ మాట్లాడకూడదని స్థానికులు ఎవరు ఇక్కడ ఉండకూడదని పాటదారులు మాత్రమే ఉండాలని చెప్పారు ఆయన తీరుకు నిరసనగా ధర్నా చేసి తమ ఆందోళన వ్యక్తం చేశారు ఉన్నతాధికారులుస్పందించి బస్టాండ్ నందు సమస్యలు పరిష్కరించాలని ఆపై సంత వేలంపాట నిర్వహించాలని కోరారు పాటదారులు ఒక్కరే డిపాజిట్ చేయడంతో సంత వేలంపాట వాయిదా పడింది

విద్యుత్ మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

కడప ఎస్ఈ కార్యాలయం వద్ద విద్యుత్ మీటర్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన ధర్నా

విశాలాంధ్ర-కడప రూరల్ : విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారి సమస్యలపై సానుకూలంగా స్పందించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం కడప ఎస్ఈ కార్యాలయం వద్ద విద్యుత్ మీటర్ రీడర్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సంస్థనే నమ్ముకొని 10 ,15 సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి మీటర్ లీడర్స్ విద్యుత్ రంగంలో సంస్కరణల పేరిట ప్రధాని మోదీ కార్పొరేటర్లకు అప్పగించేందుకు విద్యుత్ సవరణ చట్టం తీసుకొచ్చి స్మార్ట్ మీటర్ల పుణ్యమా అని ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాటాల ఫలితంగా విద్యుత్ మీటర్ రీడర్లకు ప్రత్యామ్నాయ సౌకర్యం కల్పించాలని 2024 ఫిబ్రవరి 20న అడిషనల్ సెక్రెటరీ గారు 3 డిస్కం సీఎండీలు సమక్షంలో హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. నూతన సబ్ స్టేషన్లలో, ఖాళీలు ఉన్న సబ్ స్టేషన్లలో మీటర్ రీడర్స్ ఐటిఐ అర్హత ఉన్న వారిని షిఫ్ట్ ఆపరేటర్ గాను, అలాగే వాచ్ అండ్ వార్డ్‌గా నియమించాలన్నారు. నూతనంగా ఏర్పడినటువంటి సర్కిల్ ఆఫీసుల్లో అర్హతను బట్టి కంప్యూటర్ ఆపరేటర్స్ గాను, అటెండర్స్ గాను, వాచ్మెన్ గాను నియమించేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి డివిజన్ మరియు సబ్ డివిజన్ పరిధిలో బ్రేక్ డౌన్ గ్యాంగ్ (3ం1 ముగ్గురు ఐటిఐం1 అన్ స్కిల్డ్ వర్కర్) నియమించటం వలన ట్రీ కటింగ్, మెయింటెనెన్స్, నిరంతర విద్యుత్ సప్లై కి అంతరాయం లేకుండా నిర్వహించేందుకు ఉపయోగపడే విధంగా మీటర్ రీడర్స్ ను ఉపయోగించుకోవాలని సూచించారు. 12 రోజులు రీడింగ్ అనంతరం మీటర్ రీడర్లను డిలిస్టులకు, మీటర్లు మార్చడంలో ఉపయోగించుకోవాలని ఎం.ఆర్.టి లో స్కిల్డ్ అండ్ అన్ స్కిల్డ్ వర్కర్ గా నియమించాలన్నారు. ధర్నా అనంతరం ఎస్ఈ రమణకి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా, నగర అధ్యక్షులు పి. సుబ్బరాయుడు,కాంట్రాక్టు వర్కర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్ బాబు, మీటర్ రీడర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు గఫార్ భాష, ఆర్.కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు వెంకటరమణ,లక్ష్మీనారాయణ, వెంకటనారాయణ, జోసఫ్ ఓబులేసు,కోశాధికారి సి. వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి

విశాలాంధ్ర-రాయచోటి: అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములు పేదలకు పంచాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ మిగులు భూములు దళితులకు, గిరిజనులకు వ్యవసాయ కూలీలకు సన్నకారు చిన్నకారు రైతులకు అసైన్మెంట్ కమిటీ ద్వారా భూ పంపిణీ చేపట్టాలని, కోనేరు రంగారావు భూ కమిటీ సిఫారసుల అమలు చేయాలని, జిల్లాలో ఫ్రీ హోల్డ్ భూములు పేద దళిత గిరిజనులకు పంపిణీ చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఇటు రైల్వే కోడూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు, తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ములకలచెరువు, గుడుపల్లి వద్ద చెన్నప్పగారి గడ్డ భూములు 270 ఎకరాలు పేదలకు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రైల్వే కోడూరు అధ్యక్ష కార్యదర్శులు జయరామయ్య, వినయ్, అధ్యక్ష కార్యదర్శులు ఎం.వెంకటరమణ, మల్లిక, వెంకట రమణ, పుల్లంపేట మండల అధ్యక్ష కార్యదర్శులు రమణ, తంబాలపల్లి, శంకర మదనపల్లి నియోజకవర్గ నాయకులు మునికాటయ్య రామప్ప లక్ష్మమ్మ కుమారి పాల్గొన్నారు.

చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

విశాలాంధ్ర- కలికిరి: 20 స్థానిక మండల కేంద్రంలో గురువారం ఎంఈఓ కార్యాలయం నందు ఎంఈఓ ఎస్ కరీముల్లా ,వాల్మీకిపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని సిడిపిఓ భారతీ ల ఆధ్వర్యంలో పోషణ బి - పడాయి బి, అనే అంశాలపై అంగన్వాడీ వర్కర్లకు 20 - 3-2025 , నుండి 22 - 3 - 20 25, వరకు మూడో రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నామన్నారు, మొదటగా ఎంఈఓ ఎస్ కరీముల్లా సిడిపిఓ భారతీయులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్త్రీలు తమ పిల్లలకు జన్మనిచ్చినప్పటి నుండి ఆరు సంవత్సరాల వయసు వరకు వారి ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు, అంతేకాకుండా మూడు సంవత్సరాల లోపు ఉన్న చిన్నపిల్లలను నవచేతన, అని ఆరు సంవత్సరాల లోపు ఉన్న చిన్న పిల్లలను ఆధార్ శీలా ,అని అంటారని అన్నారు, ఈ 6 సంవత్సరాలు వయసులో ఉన్న పిల్లలకు విద్యతోపాటు ఐదు రకాల అభివృద్ధి గురించి అంగన్వాడి వర్కర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు, అంగన్వాడి వర్కర్లను రెండు గ్రూపులుగా విభజించి ఒక గ్రూపుకు అరుంధతి సూపర్వైజర్ ,మరొక గ్రూపుకు ఎస్ రెడ్డి సత్తాజ్ మండల రిసోర్స్ పర్సన్స్ కలిసి శిక్షణను ఇవ్వనున్నట్లు వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అరుంధతి , రెడ్డి సత్తాజ్ రిసోర్స్ పర్సన్ ఉపాధ్యాయులు అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

ఆదరణ-3 పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలో ఉన్న అన్ని బీసీ కులవృత్తుల సంఘాల నాయకులతో ఎంపీడీఓ కార్యాలయం నందు గురువారం సమావేశం ఏర్పాటు చేసినట్లు ఏవో జాబీర్ అహమ్మద్ తెలిపారు. ఈసమావేశం నందు వారి కుల వృత్తులలో నవీకరించిన పనిముట్లను ఏర్పాటు చేయుటకు వారి నుండి కొత్త రకమైన పనిముట్లు జాబితాను తయారుచేసి జిల్లా అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. అంతేగాక సంబంధిత కొత్తరకం పనిముట్లతో వారి ఆదాయం మరియు నైపుణ్యం పెంపొందించుటకు ఈకార్యక్రమం రూపొందించబడిందని,అందులో భాగంగా

వారికి అవగాహన కల్పించడం జరిగినదని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో సంఘాల నాయకులు నాగేశ్వరావు, శ్రీకాంత్,వెంకట రమణ తదితర కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

టమోటా రైతుల్ని ఆదుకోవాలి

అసెంబ్లీలో పీలేరు ఎమ్మెల్యే

దళారీ వ్యవస్థలతో దగా పడుతున్న రైతులు

విశాలాంధ్ర- పీలేరు: రాష్ట్రంలో టమోటా రైతుల్ని గిట్టుబాటు ధరలు కల్పించి ప్రభుత్వమే టమోటా కొనుగోలు చేసి రాష్ట్ర వ్యాప్తంగా రైతుల్ని ఆదుకోవాలని, సంబంధిత వ్యవసాయ శాఖ మంత్రిని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి రైతుల్ని ఉద్దేశించి అసెంబ్లీలో విన్నవించారు.దక్షిణ భారతదేశంలోనే అతి అతిపెద్ద టమోటా మార్కెట్ లు మదనపల్లి కలకడ కలికిరి గుర్రంకొండ మండలాల్లో ఉన్నాయని, ఉమ్మడి చిత్తూరు జిల్లా 14 నియోజకవర్గాల్లోనే కాకుండా కడప అనంతపురం జిల్లాలో కూడా రైతులు టమోటా పంటను నమ్ముకుని లక్షల ఎకరాల్లోసాగు చేస్తున్నారని, అప్పులు చేసి పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాంటి సమయంలో రైతుల్ని ఆదుకోవడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మార్కెట్ కమిటీ తరఫున రైతుల దగ్గరనుండి 10 నుండి 15 రూపాయల వరకు ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతుల్ని ఆదుకోవాలని ఆయన అన్నారు. రేయి అనక పగలు అనక కుటుంబ సభ్యులంతా కలిసి వ్యవసాయం చేస్తూ అప్పులు చేసి పంటలు పండించి గిట్టుబాటు ధరలు లేక అల్లాడుతున్నారని, పంట పండించి మార్కెట్ కు తీసుకువెళ్తే అక్కడ దళారీలు, వ్యాపారస్తులు వంద కిలోల టమోటాలకు 10 కిలోలు తీసుకుంటూ పైనుండి ముక్కులు పిండి కమీషన్లు గుంజుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా టమోటా పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతుల్ని ఆదుకోవాలని ఆయన తెలిపారు.

ఆస్తి పన్ను బకాయిలు చెల్లించండి: కమీషనర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని ప్రజలు తమ ఆస్తిపన్ను బకాయిలను ఈ నెల 31వ తేదీలోపు చెల్లించాలని మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ కోరారు. 31లోపు చెల్లించే వారికి ఎలాంటి అపరాధ రుసుం ఉండదని ఏప్రిల్ నుండి అపరాధ రుసుముతో కలిపి చెల్లించాల్సి ఉంటుందని ఆయన వివరించారు. మున్సిపల్, సచివాలయాల సిబ్బంది పన్నుల వసూళ్ల విధులలో ఉన్నారని ఆయన గుర్తుచేశారు. మున్సిపల్, సచివాలయాల వద్ద పన్నుల వసూళ్లకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ఉన్న నేపథ్యంలో ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జాతీయ స్థాయిలో రాణించిన లాస్యశ్రీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లా కడప పట్టణం నందు మున్సిపల్ కార్పొరేషన్ గాంధీనగర్ పాఠశాల ఎం.లాస్య శ్రీ అనే విద్యార్థిని స్కూల్ గేమ్స్ చెస్ జాతీయస్థాయిలో బ్రాంచ్ మెడల్ సాధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్. ఆశ్రిఫన్ విద్యార్థిని అభినందించడం జరిగింది. స్కూల్ గేమ్స్ చెస్ యు/17 క్యాటగిరి జాతీయస్థాయి పోటీలలో మహారాష్ట్ర నారదవాడ జిల్లాలో జరిగినటువంటి జాతీయస్థాయి పోటీలలో పాల్గొని మెడల్ సాధించారు చదువుతోపాటు ఆటలలో కూడా ముందుండి రాణించాలని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా, రాష్ట్ర స్థాయి పాల్గొని చెస్ టోర్నమెంట్‌లో మెడల్స్ సాధించి జాతీయస్థాయికి ఎంపికైనందుకు మాకు చాలా ఆనందంగా ఉందని అలాగే జాతీయస్థాయిలో చెస్ చాంపియన్ షిప్‌లో బ్రాంచ్ మెడల్ సాధించడం అనేది చాలా గొప్ప విషయమని లాస్య శ్రీ విద్యార్థిని అభినందించారు. పాఠశాలల్లో ఉన్నటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ కూడా లాస్య శ్రీ విద్యార్థిని ఘనంగా సత్కరించారు. గాంధీ నగర్ పాఠశాల పి.ఈటీ.ప్రసాద్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గేట్ 2025 ర్యాంకుల్లో ఆర్జీయూకేటీ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-వేంపల్లి: రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయానికి చెందిన నూజివీడు, ఇడుపులపాయ, ఒంగోలు, శ్రీకాకుళం క్యాంపస్‌లకు చెందిన సుమారు 400 మంది విద్యార్థులు గేట్ 2025 పరీక్షల్లో ప్రతిభ చూపుతూ అద్భుత ర్యాంకులు సాధించారు. వీరిలో 30 మందికి పైగా విద్యార్థులు వెయ్యిలోపు ర్యాంకులు సాధించడం విశేషం.నూజివీడు క్యాంపస్‌కు చెందిన అశోక్ అమిరెడ్డి కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో అఖిల భారత స్థాయిలో 12వ ర్యాంకు సాధించి విశ్వవిద్యాలయానికి గొప్ప ప్రతిష్ట తెచ్చారు. వీరిని ట్రిపుల్‌ఐటీ అధ్యాపక బృందం అభినందించింది

ఉపాధిలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు:డ్వామా పిడి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : మహాత్మాగాంధీ, జాతీయ ఉపాధి హామీపథం పనుల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని డ్వామా పీడీ వెంకటరత్నం పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపిడివో ఆవరణంలో 19వ సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులపై 16 గ్రామ పంచాయతీలలో జరిగిన పనులపై ఈ నెల 05 నుంచి 19 వరకు సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 1639 పనులకు గాను 15,32,95,610 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేశారు. మెటీరియల్ 4,093,5657 కోట్లు రూపాయలు మంజూరు అయాయి. ఉపాధి, పనులు ఉద్యానవన మామిడి చెట్లుకు సంబందించి 11 వేల కోట్ల రూపాయలు పనులు మంజూరు అయ్యాయి. ఈ సామాజిక తనిఖీకి 5 మంది డీఆర్పిలను నియమించారు. ఈ తనిఖీల్లో ఎక్కువగా అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నట్లు తనిఖీలో బయట పడ్డాయి. కేవలం 16 గ్రామ పంచాయతీలలో జరిగిన అక్రమాలకు 43,243 రూపాయలు, ఏపిడి తనిఖీలో 1,91,425 రూపాయలు మాత్రమే రికవరీ చేశారు. ప్రతి గ్రామంలోను అక్రమాలు చోటు చేసుకోవడంతో ఇదే ఆసరాగా తీసుకొని డిఆర్పిలు ఉపాధి క్షేత్రస్థాయి సిబ్బంది తెలిపారు. డ్వామా పీడి ఏపీడీ అధ్యక్షతన గ్రామాలల్లో జరిగిన పనుల అక్రమాలపై చదివి వినిపించారు. ప్రతి గ్రామంలోను లక్షల రూపాయలు అక్రమాలు చోటు చేసుకున్నట్లు సామాజిక తనిఖీలో తేలాయి. డిఆర్పిలు ముడుపులు తీసుకొని వందల రూపాయల అక్రమాలకు పాల్పడినట్లు లెక్కలు చూపించారు. దీంతో పక్కనే ఉన్న డ్వామా పీడి ప్రతి గ్రామం నుంచి అక్రమాలు బయటపడడంతో ఆగ్రహం వ్యక్త చేశారు.గతంలో ఉన్న ఉపాధి క్షేత్రస్థా సిబ్బంది ఈ తప్పులు కప్పిపుచ్చుకోవడానికి ఒక్కొక్క గ్రామ పంచాయతీ నుంచి డిఆర్పిలకు లక్షా 50వేల రూపాయలు వసూలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిడి నందకుమార్ రెడ్డి, వాటర్ షెడ్ ఏపీడి లక్ష్మీ నరసయ్య, ఇంచార్జ్ ఎంపిడిఓ ఉషారాణి, ఏపిడిఓ డిల్లీబాబు, టిఏలు, క్షేత్రసాయి సిబ్బంది పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా అభివృద్ధి కొరకు సహకరించండి

సీఎం చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అసెంబ్లీ లోనీ సిఎం ఛాంబర్ లో కడప జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాస రెడ్డి తో పాటు ఉమ్మడి కడప జిల్లా ఎంఎల్ఏలు, ఎమ్మెల్సీ, మంత్రి సిఎం చంద్రబాబు నాయుడుని కలిసి జిల్లా అభివృద్ధి పై చర్చించారు. కలిసిన వారిలో ఉమ్మడి కడప జిల్లా ఎంఎల్ఏలు ఆర్.మాధవి రెడ్డి, చైతన్య రెడ్డి, వరదరాజులురెడ్డి, ఆరవ శ్రీధర్, మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి, జమ్మలమడుగు ఇంచార్జి భూపేశ్ రెడ్డి, వైఎస్ఆర్ జిల్లాగా ఉన్న పేరును వైఎస్ఆర్ కడప జిల్లా గా మార్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి కడప జిల్లా సమస్యలపై అభివృద్ధికి సహకరిం చాలని సీఎం చంద్రబాబు నాయుడుని విజ్ఞప్తి చేశారు.మేలో అంగ రంగ జరగబోతున్న మహానాడు కార్యక్రమం ఏర్పాట్లపై చర్చించారు.

ఏనుగుల దాడిలో మృతి చెందిన కుటుంబాలకు

ఆర్థిక సహాయం అందించిన ముక్కా వరలక్ష్మి

విశాలాంధ్ర రైల్వేకోడూరు: మహాశివ రాత్రి పర్వ దినం సందర్భంగా ఓబులవారిపల్లి నుంచి సుమారు 37 కిలోమీటర్ల దూరంలో ఉన్న తలకోన సిద్దేశ్వరస్వామిని దర్శించుకోవడానికి గత నెల ఫిబ్రవరి 25 తేదీన మంగళవారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో సుమారు 30 మంది భక్తులు కాలినడకన బయలుదేరి వెళ్లారు.అప్పటి వరకు శివనామస్మరణతో మార్మోగిన శేషాచలం అడవులు ఒక్కసారిగా ఏనుగుల గుంపు దాడితో భీతావహంగా మారాయి.నడిచి వెళ్లి స్వామిని దర్శించుకుంటే పుణ్యం వస్తుందన్న నమ్మకంతో వెళ్లి గజరాజుల దాడికి గురై ముగ్గురు భక్తులు మృతి చెందారు.అ రోజు కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి తనయులు విశాల్ రెడ్డి, సాయి వికాస్ రెడ్డి, హుటాహుటిన కన్నెకుంట ఎస్టీ కాలనీకి వెళ్లి మృతులు తుపాకుల మణెమ్మ (40), తిరుపతి చంగల్ రాయుడు (35) కుటుంబాలకు వెళ్లి పరామర్శించి మీకు మేము ఉన్నాం,భయపడవద్దు అని కన్నీటిని తుడిచి ఓదార్చారు.ఒక్కోక్క గిరిజన కుటుంబానికి ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయలు ఇస్తామని వరలక్ష్మి హామీ ఇచ్చారు.హామీ మేరకు మృతి చెందిన రోజే అంత్యక్రియల కోసం ఒక్కోక్క గిరిజన కుటుంబానికి 20 వేల రూపాయల చొప్పున రెండు కుటుంబాలకు 40 వేల రూపాయలు ఇచ్చి ఆదుకున్నారు.మిగిలిన 1 లక్ష 60 వేల రూపాయలు గురువారం సాయంత్రం ఒక్కోక్క కుటుంబానికి 80 వేల రూపాయల చొప్పున రెండు కుటుంబాలకు ఒక లక్ష అరవై వేల రూపాయలు బ్యాంకు చెక్ లు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.మీకు మేము అండగా ఉంటాం అని గిరిజన కుటుంబాలకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లిఖార్జున రెడ్డి,యామల సిద్దేశ్వర,తిరుపతి శేఖర్,కొలవల సుబ్బరామిరెడ్డి, ఉడుం శివారెడ్డి స్థానిక గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ చేసిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నందు బద్వేలు పట్టణంలోని మాస్క్ కమిటీ అధ్యక్షులు షేక్ అల్లాబకాష్ ఆధ్వర్యంలో దాదాపు 400 మందికి ముస్లిం నిరుపేదలకు రంజాన్ పండగకు కావలసిన నిత్యం వస్తువులు మరియు బియ్యం తదితర సామాగ్రిని ఉచితంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ మహనీయుడైన మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమనిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాసవ్రతం ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారని మరియు క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశం అని ఆయన అన్నారు. ముస్లింలు అతిపవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని, ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని, ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాను ఆకాశం నుంచి పంపించారని ముస్లింల నమ్మకం అని ఆయన పేర్కొన్నారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపు మాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ అల్లా బకాష్ మాస్ కమిటీ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ బాషా ప్రెసిడెంట్ సరిటాల మౌలాలి 14వ వార్డు ఇన్చార్జ్ మాస్ కమిటీ సెక్రటరీ షేక్ షఫీ బద్వేల్ మైనారిటీ అధ్యక్షుడు షేక్ కరీముల్లా ఏవన్ సప్లయర్స్ షేక్ ఇంతియాజ్ షేక్ బావాజీ షేక్ షరీఫ్ ఉమా ట్రావెల్స్, మండల కన్వీనర్ సి.భాష, ఎంపీటీసీలు ఇషాక్, ముత్తుజ, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, బద్వేలు వైసిపి 14వ వార్డు ఇన్చార్జి పరిటాల మౌలాలి, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పొదిలి మస్తాన్ (మనీ) వార్డు మెంబర్,హుస్సేన్ పీరా, భాష, సయ్యద్, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.